**5వ పాఠం** **జూలై 24-30**

# నా యొద్దకు రండి

**సబ్బాతు మధ్యాహ్నము** **జూలై 24**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మత్తయి 11:20-30; 1పేతురు 3:4; యెషయా 57:15; గలతి 5:1; నిర్గమ 18:13-22.**

**కంఠతవచనం : "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును" (మత్తయి 11:28).**

మత్తయి 11:28లో యేసు యొద్ద నుండి వచ్చిన ఒక ఆశ్చర్యకరమైన వాగ్దానమును చూస్తున్నాము. మనమందరము అలసిపోయిన అనుభవమును పొందిన వారమే కదా? మనము ప్రయాసముతో భారములను మోస్తున్నాము. అనుదినము చేసే పని భారముగా ఉంటుంది. జీవితము కూడా భారముగా సాగిపోతుంది. ఎంత అలసి వున్నామో ఆయనకు తెలుసునని "యేసు మనకు చెప్పుచున్నాడు. ఆయనను అనుమతించినచో విశ్రాంతిని కనుగొనుటకు ఆయన మనకు సహాయము చేయును".

ఆయన భారమును మనలను మోయమని యేసు అడుగుచున్నాడు. "నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నది" (మత్తయి 11:30) అని యేసు చెప్పెను. ఆ మాటలలో ఉన్న అర్ధమేమిటి? మన భారములను మనమే మోసుకొనుట మానివేయమని ఆయన చెప్పుచున్నాడు. మన భారములను ఆయనకు అప్పగించమని అడుగుచున్నాడు. ఆయన భారములను మనము అంగీకరించి వాటిని మోయమని పిలుస్తున్నాడు. ఆయన భారములు మోయుటకు తేలికగా ఉంటాయి.

యేసు ఈ వాగ్దానమును మనకు ఇప్పుడే చేస్తున్నాడు. అయితే పాపముతో నిండిన ఈ భూమి మీద మనము జీవిస్తున్నాము. అందుచేత విశ్రాంతిని గూర్చిన ఈ వాగ్దానము యొక్క నెరవేర్పు ఏవిధముగా సాధ్యమగును. ఆదామవ్వలు పాపము చేసినపుడు దేవుడు వారితో "నీ ముఖము చెమట కార్చి ఆహారము తిందువు" (ఆది 3:19) అని యేసు చెప్పెను. మన మంచి కొరకే మనము చేసే పని భారముగా ఉంటుంది.

కావున కష్టపడి పనిచేయుట మరియు ఎక్కువ భారములను మోయుట అంటే ఏమిటో మనకు తెలుసు. కొన్నిసార్లు ఈ బరువులను ఒంటరిగా మోయుటకు సాధ్యపడకపోవచ్చు. అటువంటి పరిస్థితిలో యేసు చెప్పుచున్నట్లు మనము విశ్రాంతిని పొందదమనే విషయాన్ని

ఏవిధముగా నేర్చుకొనగలము?

**ఆదివారం** **జూలై 25**

## నేను మీకు విశ్రాంతిని అనుగ్రహించెదను (మత్తయి 11:20-28)

**మత్తయి 11:20-28 చదువుడి. ఈ వాక్యాలలో యేసు ఇట్లు చెప్పాడు. "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కలుగజేతును" (మత్తయి 11:28) యేసు ఈ విధముగా ఎందుకు చెప్పాడు? యేసు ఏవిధముగా మనకు విశ్రాంతి కలుగజేయును?**

మంచి కారణము లేకుండా యేసు ఎన్నడూ ఏమీ చెప్పలేదు. మత్తయి 11:28లోని మాటలను మనము అర్ధము చేసుకొనగోరినయెడల ఈ వాక్యానికి ముందు వ్రాయబడిన వాక్యాలను పరిశీలించవలసియున్నది. ఇది మనము యేసును అపార్ధము చేసుకొనకుండుటకు సహాయపడుతుంది.

మత్తయి వ్రాసిన యేసు యొక్క వృత్తాంతములో మత్తయి 11వ అధ్యాయములో మనకొక మార్పును మత్తయి చూపిస్తున్నాడు. గలిలయలో ఉన్న కొన్ని పట్టణాలను గూర్చి యేసు కొన్ని కఠినమైన మాటలను పలికాడు. అక్కడ జీవించుచున్న ప్రజల యొక్క ప్రవర్తనను యేసు సమ్మతించలేదు. ఆయనను ప్రజలు ఇష్టపడుదురని వారు వినుటకు ఏ మాటలను ఇష్టపడుదురో వాటిని చెప్పే తత్వము కాదు యేసయ్యది. వారికి ఏ మాటలు ఎక్కువ అవసరమో యేసు ఆ మాటలను చెప్పేవాడు. అందువల్ల యేసునకు ప్రజాదరణ ఎక్కువగా లభించలేదు. దానికితోడు అన్యాయముగా ప్రవర్తించే వారితో యేసు స్నేహము చేసేవాడు (మత్తయి 9:9-13). "నేను పాపములను క్షమించగలను" అని యేసు చెప్పుట ద్వారా ఎక్కువమంది విరోధులు ఏర్పడ్డారు. ఆయన ఆవిధముగా మాట్లాడుట అవమానకరమైన విషయముగా యూదా మతనాయకులు భావించారు (మత్త 9:1-8).

ప్రజలనుద్దేశించి యేసు కొన్ని కఠినమైన మాటలను పలికాడు. వారిని సొదొమ ప్రజలతో పోల్చి చూసాడు. సొదొమ పట్టణము దుర్మార్గముతో కూడుకొనినది. విమర్శన దినమందు నీగతికంటే సొదొమ దేశపు వారి గతి ఓర్వతగినదై యుండునని మీతో చెప్పుచున్నాను" అనెను (మత్త 11:24).

యేసు యెడల కోపముతో ప్రజలు ప్రవర్తించడం మొదలు పెట్టారు. అంతలోనే యేసు వేరే అంశమును గూర్చి చర్చించడం మొదలుపెట్టాడు. ప్రజలకు ఆయన నిజమైన

విశ్రాంతి అనుగ్రహిస్తానని చెప్పెను. సమస్తమును నా తండ్రి చేత నాకప్పగింపబడి యున్నది (మత్త 11:27) అని చెప్పెను. యేసు దేవుడైయున్నాడు గనుక ఆయనను వెంబడించు వారికి విశ్రాంతిని ఆయన అనుగ్రహించగలడు. తండ్రి మరియు యేసు ఒకరైయున్నారు.

మన భారములన్నింటిని యేసుపై పెట్టుటకు ఏమి చేయవలసి యున్నాము. మత్తయి 11:28లో "రండి" అనే మాటతో యేసు మనలను ఆహ్వానించుట మొదలు పెట్టాడు. ఇదే మాట గ్రీకు భాషలో ఒక ఆజ్ఞగా పరిగణింపబడుతుంది. 'రండి' అనే మాట ద్వారా మన జీవితాలను యేసు తన స్వాధీనములోనికి తీసుకొనే విధంగా అనుమతిస్తున్నామని కూడా దాని అర్ధమైయున్నది.

**సోమవారం** **జూలై 26**

## నా బోధనలను అంగీకరించుము నా యొద్ద నేర్చుకొనుము (మత్తయి 11:29)

మత్తయి 11:28లో యేసు మన భారములను ఆయనకు అప్పగించమని మనలను ఆహ్వానించుట చూస్తున్నాము. (మత్త 11:29,30)లో తన బోధనలను అంగీకరించమనియు, ఆయన యొద్ద మనలను నేర్చుకొనమని యేసు ఆజ్ఞాపిస్తున్నాడు. విశ్రాంతిని అనుగ్రహిస్తానని ఇచ్చిన ఆహ్వానము తరువాత వెంటనే యేసు ఎందుకు ఈ ఆజ్ఞను మనకిచ్చియున్నాడు.

మత్త 11:28లో యేసు మనలను తన యొద్దకు రమ్మంటున్నాడు. నిన్నటి పాఠములో చూసినట్లుగా "రండి" అనే క్రియాపదము నిజముగా ఒక ఆజ్ఞయైయున్నది. తరువాత మత్త 11:29లో 1. అంగీకరించండి మరియు 2. నేర్చుకొనుడి అని మరొక రెండు ఆజ్ఞలను యేసు ఇస్తున్నాడు. ఈ రెండు క్రియాపదములు మన గమనాన్ని యేసువైపు త్రిప్పుటకు సహాయపడును.

"అంగీకరించు" అనే ఈ మొదటి ఆజ్ఞ తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన క్రీస్తును గూర్చి కొన్ని ప్రాముఖ్య విషయాలను చూపిస్తున్నది. హృదయములోను మరియు మనసులలోను తండ్రి మరియు యేసు ఒక్కరుగా యున్నారని నేర్చుకొనియున్నాము. వారిరువురు చాలా సన్నిహితముగా కలిసి యున్నారని మత్త 11:25-27 చూపిస్తుంది. మానవులను రక్షించు నిమిత్తమై వీరిరువురు చాలా సన్నిహితముగా పని చేస్తున్నారు. మన జీవితాలను సంపూర్ణముగా వారికి సమర్పించుకొనవలసిన పని మనపై యుంది.

దేవుడు మనకు మరొక పని కూడా అప్పగించాడు. మన చుట్టూ ఉన్న తోటి మానవులకు ఆశీర్వాదకరముగా ఉండవలసియున్నాము. మనకు దేవుడు చేయమని అప్పగించిన పనిని చేయుట ద్వారా జీవితాలను సంపూర్ణముగా ఆయనకు సమర్పించుకున్నామని చూపిస్తున్నాము. మనము చేసే పని మన ఆధీనములో ఉండదు. దేవుని ఆధీనములో ఉంటుంది. అందుచే ఆయన బోధనలను సులభంగా అంగీకరించవచ్చు. ఆయన పని భారమును మోయుట తేలికగా ఉండును (మత్త 11:30).

'నా యొద్ద నేర్చుకొనుడి' అనునది రెండవ ఆజ్ఞ. ఇందులో యేసు యొక్క అనుచరులుగా ఏ పనిని చేయాలో ఆయన మనకు చూపును "నేర్చుకొనుడి" అనే క్రియాపదము గ్రీకు భాషలో 'అనుచరుడు' అనే మాటకు సంబంధమున్నట్లు సూచిస్తుంది. యేసు నొద్ద నేర్చుకునేటప్పుడు ఆయన అనుచరులమైపోతాము. యేసుకు విధేయులమైయుంటాము. ఆయన బోధనలకు విశ్వాసులమైయుంటాము.

కొన్ని బైబిళ్లలో 'నా బోధనలను అంగీకరించుము' అనే మాటలను 'నాకాడిని ఎత్తుకొనుము" అని వ్రాసియుంటుంది (మత్త 11:29) కాడి ఒక పొడవాటి చెక్కతో చేస్తారు. వానిని రెండు జంతువుల మెడల మీదుంచి బరువైన సామానులను లాగుటకు ఉపయోగిస్తారు. యేసు కాలములో కాడిని ధర్మశాస్త్రమునకు పర్యాయపదముగా వాడేవారు. ఆయన బోధలకు విధేయులుగా ఉండమని యేసు మనలను కోరుచున్నాడు (మత్త 11:29).

**యేసు అనుగ్రహించు విశ్రాంతిని మనము ఏవిధముగా పొందవచ్చును?**

మంగళవారం జూలై 27

## నేను సాత్వికుడను మరియు దీనమనస్సు గలవాడను (మత్తయి 11:29)

**సాత్వికము కలిగియుండుట మరియు హృదయములో గర్వము లేకుండుట అనగా ఏమిటి? మత్తయి 5:5; 1పేతురు 3:4 మరియు యెషయా 57:15 చదువుడి.**

2 కొరింథి 10:1లో పౌలు మాట్లాడుతూ 'యేసుక్రీస్తు యొక్క సాత్వికమును మరియు మృదుత్వమును గూర్చి వివరిస్తున్నాడు. సాత్వికము మరియు దయ గల లక్షణాలు కలిగియుండుట వలన యేసు బలహీనుడైయున్నాడా? లేదు. యేసు ఎవరితోను

వాదించుట మరియు పోట్లాడుట చేయలేదు. ఆయన చేయుచున్న దేవునిని పనికి ఏవిధమైన ఆటంకము కలుగకుండు నిమిత్తము యేసు తరచుగా జగడముల జోలికి అసలు వెళ్ళేవాడు కాదు (యోహాను 4:1–3).కొన్నిసార్లు ప్రజలు యేసుతో వాదించి పోట్లాడుటకు కనిపెట్టేవారు. అయితే యేసు ధైర్యవంతుడు. ఆయనను ప్రశ్నించే ప్రజలకు నిర్భయముగా జవాబులిచ్చేవాడు. అదే సమయములో యేసు చాలా దయగలవాడు. యేసు సిలువ మీద మరణించుటకు వెళ్ళేముందు యెరూషలేము విషయమై ఏడ్చెను అని (లూకా 19:41–44 వ్రాయబడియున్నది). ఆ సమయములో ఎవరి మీద శాపములు పలుకలేదు. భవిష్యత్తులో ఎన్నో ఘోరమైన సంఘటనల వలన శ్రమలు పొందుదురని ఆ ప్రజలనుద్దేశించి గద్గద స్వరముతో పలికెను.

నూతన నిబంధన గ్రంథకర్తలు తరచుగా యేసును రెండవ మోషేగా చూపారు. మోషే చేసినట్లుగానే యేసు ఒక కొండపై నుండి మాట్లాడెను. మోషే వలెనె యేసు తన రాజ్యానికి సంబంధించిన నియమాలను గూర్చి ప్రజలకు వివరించెను (మత్త 5:1). అరణ్యములో మోషే ద్వారా జరిగిన అద్భుత కార్యము వంటి అద్భుతమును యేసు చేసెను. గొప్ప జన సమూహమునకు యేసు ఆహారమును పంచి పెట్టెను (మత్త 14:13–21). సంఖ్యా 12:3లో "మోషే భూమి మీదున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు" అని మోషేను గూర్చి చెప్పియుండగా యేసు తనను గూర్చి తానే మత్త 11:29లో నేను సాత్వికుడనని చెప్పెను. యేసు 5 వేల మందికి ఆహారమును పంచిపెట్టినపుడు "ఆ మనుష్యులు యేసు చేసిన సూచక క్రియను చూచి నిజముగా ఈ లోకానికి రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకొనిరి" (యోహాను 6:14) ఆ మాటలు మనలను మోషేను గుర్తు చేసుకొనే విధముగా ఉన్నవి (ద్వితి 18:15).

యేసు మరియు మోషేలలో ఎవరు ఎక్కువ సాత్వికుడు? ఎవరెక్కువ దీనమనస్సు గలవారు? తప్పనిసరిగా యేసే ఆ గుణాలు ఎక్కువ కలవాడు. మన రక్షకుడైన యేసు పరలోకము నుండి దిగివచ్చెను. అవును మోషే తన ప్రజలను రక్షించుట కొరకు తన ప్రాణమును ఇచ్చుటకు సిద్ధపడెను. అయితే అతని మరణము తన ప్రజలకు ఏమాత్రము ఉపయోగపడదు. అతడు కూడా ఒక పాపియే. ఆయనకు కూడా రక్షకుడు అవసరమే. తన పాపాల కొరకు మూల్యమును చెల్లించుటకు అతనికి వేరొకరు అవసరమాయెను.

మన స్థానములో నిలువ గలిగే ఒక రక్షకుడు మనకు అవసరము. సిలువ మీద మన స్థానములో నిలువబడుటకు ఒక ప్రత్యామ్నాయము అవసరము. మన పాపములకు మూల్యము చెల్లించుటకు యేసు ఒక్కడే సిలువ మీద వ్రేలాడగలడు.

బుధవారం జూలై 28

**నా సేవ చేయుట సులభము (మత్త 11:30)**

యేసు తన 'బోధనలను అంగీకరించమని' మనలను అడుగుచున్నాడు. మంగళవారం పాఠంలో మనము చూచినట్లుగా 'నా బోధనలను అంగీకరించుము' అనే విషయాన్ని కొన్ని బైబిళ్ళలో 'నా కాడిని తీసుకొని దానిమోయుడి' (మత్త 11:29) అని వ్రాయబడెను. కాడి అనేది ఒక పొడవైన చెక్కతో చేయబడుతుంది. ఆ కాడిని రెండు జంతువుల మెడల మీద ధరింపజేయుట ద్వారా దానికి కట్టిన బరువులను ఆ రెండు జంతువులు కలిసిలాగుతాయి. 'కాడి'ని యేసు ఒక పద చిత్రముగా ఉపయోగించాడు. ఈ భూమి మీద యేసు జీవించిన కాలములో కాడి ఒక పద చిత్రముగా దేవుని ధర్మశాస్త్రమునకు పోల్చబడెను. పది ఆజ్ఞలు యూదులు కాడిని పోల్చి తప్పుగా అర్థము చేసుకున్నారు. ఆజ్ఞలకు విధేయత చూపుట ద్వారా వారు రక్షింపబడుదురని నమ్మిరి. అందుచేత ఆజ్ఞలు గైకొనే విషయములో ఎంతో కష్టపడి వారి పరిపూర్ణతను సంపాదించుకొనుటకు ప్రయత్నించేవారు. అందువలననే ధర్మశాస్త్రము ఒక కాడివలె భారమైనదని భావించారు.

**'సులువుగా' అని మత్త 11:30లో వ్రాయబడిన గ్రీకు పదమును 'మంచిది, ఆనందభరితమైనది. ఉపయోగకరమైనది మరియు సహాయపడేది అని కూడా వ్రాయవచ్చును. దేవుని ధర్మశాస్త్రమును గైకొనుట చాలా కష్టముతో కూడుకున్న విషయమని అనేకులు భావిస్తారు. అట్టివారు ఆజ్ఞలు నిజముగా సుందరమైనవని గ్రహించుటకు మనమెట్లు సహాయపడగలము? ధర్మశాస్త్రమును అనుగ్రహించిన వానిని వారు ప్రేమించునట్లు ఏవిధముగా సహాయపడగలము?**

మనము యేసుతో నడిచే నడక ఎల్లవేళలా సులభంగా ఉండకపోవచ్చును. అయితే యేసుతో కలిసి నడవడం ఎల్లప్పుడూ మంచిదే. యేసుతో నడచుట సక్రమమైన విషయమే.

కొన్నిసార్లు పడిపోవచ్చును. అయితే యేసు మనలను లేపి తిరిగి మన స్థానములో ఉంచగలడు. యేసును మన పక్షమున పెట్టుకొని ఆయనతో మన నడకను కొనసాగించవచ్చును.

గలతి 5:1లో పౌలు ఈ విధముగా వ్రాసాడు. క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసెను గనుక మనమిప్పుడు స్వతంత్రులముగా ఉన్నాము. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి. మరల దాస్యమను కాడి క్రింద అనగా అర్థమేమి? ఏవిధముగా యేసు మనలను స్వతంత్రులనుగా చేసెను? నా కాడిని మోయుడి అని యేసు చెప్పుచున్నాడు. (మత్తయి 11:29) ఈ కాడిని మరియు పౌలు మనలను హెచ్చరిస్తున్నట్లు దాస్యమనెడి కాడికి తేడా ఏమిటి?

ధర్మశాస్త్రమునకు దాస్యము అని పౌలు చెప్పినట్లు ఇది పది ఆజ్ఞలకు విధేయత చూపించుటకు సంబంధించినదికాదు. దేవుడిచ్చిన ధర్మశాస్త్రమునకు విధేయత చూపినపుడు మాత్రమే మనకు నిజమైన విశ్రాంతి దొరుకును. మన విశ్వాసమును బట్టి ధర్మశాస్త్రమునకు విధేయత చూపగలము.

**గురువారం** **జూలై 29**

## నా భారము తేలికగా ఉన్నది (మత్తయి 11:30)

“నా భారము తేలికగా ఉన్నది” (మత్త 11:30) అనే ఒక పద చిత్రమును మత్త 11:30లో యేసు ఉపయోగించాడు. యేసును సేవించుట, ఆయన బోధనలను అంగీకరించుట సులభమని మనము అంగీకరించాలని యేసు యొక్క ఉద్దేశము. మన మంచి ప్రవర్తన ద్వారా రక్షించుకొనే ప్రయత్నం చేయుట కన్నా పైన పేర్కొన్న ఆ రెండు చేయుట సులభమని గ్రహించవలసియున్నది.

**ఈ వారమందు ఒక పాఠములో యేసును మోషేతో పోల్చి చూసాము. మోషే యొక్క మాదిరిని మరొకసారి చూద్దాము. నిర్గమ 18:13-22 చూడుడి. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి ఎర్ర సముద్రము దాటిని తరువాత యిత్రో మోషేను దర్శించుటకు రాగా, మోషే నాయకత్వ భారమును నిర్వహించే విషయములో యిత్రో ఏవిధముగా సహాయపడెను.**

ప్రజలు న్యాయ సలహాలు తీసుకొనుటకు మోషే యొద్దకు వచ్చినట్లు నిర్గ 18:13

వివరిస్తుంది. తీర్పు తీర్చమని మోషే యొద్ద ఉదయము మొదలుకొని సాయంకాలము వరకు ప్రజలు వస్తూనే ఉన్నారు. అంత కష్టపడి మోషే దినమెల్ల పనిచేసినచో త్వరలో అలసిపోవునని యిత్రో చూసి, సామర్థ్యము కలిగిన సహాయకులను ఏర్పాటు చేసుకొనుట ద్వారా సుళువైన సమస్యలకు వారే పరిష్కార మార్గముగా తెలుపగలరు. కష్టమైన సమస్యలను మోషే పరిష్కరించవచ్చునని సలహా యిచ్చెను. మోషే తన మామయైన యిత్రో సలహాను పాటించెను.

మోషే నేర్చుకున్న పాఠమును మనము కూడా నేర్చుకోవాలి. మన కార్య భారమును ప్రజలు పంచుకొనే విధముగా వారికి బాధ్యతలను అప్పగించాలి. అందువలననే యేసు తన భారము తేలికగా ఉందని చెప్పెను. మన సమస్యలన్నిటిని భరించుటకు యేసే సరియైన వ్యక్తి అని గుర్తుంచుకోవాలని ఆయన కోరుచున్నాడు. ఇదే బైబిలు సత్యమును పౌలు 1 కొరింథి 12:12–16లో చూపిస్తున్నాడు. ఇందులో క్రీస్తు శరీరమును గూర్చి వ్రాస్తున్నాడు. ఈ పద చిత్రము ఒకరి సమస్యలను మరొకరు ఏవిధముగా పంచుకొనవలెనో అనే విషయాన్ని వివరిస్తుంది. ఎటువంటి భారమైనను మోయగలుగుటకు ఒక దేహము ఆరోగ్యవంతమైనదిగా ఉండాలి. మనకు బలమైన, ఆరోగ్యవంతమైన కాళ్ళు చేతులు భుజాలు మరియు ఏ పనినైనా చేయుటకు కండరములుండాలి.

**గలతీ 6:2 చదువుడి. ఒకరి భారమును ఒకరు భరించాలని ఈ వాక్యము చెబుతుంది. ఈ పని చేసేటప్పుడు దేవుని ఆజ్ఞలను గైకొనడము గూర్చి ఏ నిజమైన భావమును చూపిస్తుంది.**

గలతీ 6:1; 6:2ను బాగుగా అర్థము చేసుకొనుటకు సహాయపడుతుంది. పాపము చేసే క్రైస్తవులకు ఏవిధముగా సహాయము చేయాలో పౌలు గలతీ 6:1 చూపిస్తున్నాడు. వారి భారాలను సమస్యలను మోయుట ద్వారా వారికి సహాయపడాలి. పాపులు దేవునివైపు తిరిగి రావాలి. ఆ విధముగా వారు వచ్చే రీతిలో మనము వారికి సహాయపడాలి.

**శుక్రవారం** **జూలై 30**

## అదనపు అధ్యయనము

“మీరు చేయుచున్న పని కష్టముగా ఉన్నదా? జీవితము చాలా కష్టకాలములో నిండియున్నదని ఫిర్యాదు చేస్తున్నావా? పాపమునకు వ్యతిరేకముగా నిలువబడుటకు నీకు శక్తి చాలడం లేదా? క్రైస్తవ జీవితము చాలా కష్టమైనదిగా నీవు భావించుచున్నావా? నీవు సాతానుకు సేవలు చేస్తున్నావా?” –ఎలెన్ జి వైట్, చైల్డు గైడెన్సు, పుట 267.

"దేవుని యొక్క కృపను లేక అను(గహమును సంపాదించుకొనుటకు మనమేమియు చేయలేము. మనము రక్షింపబడుటకు మంచి కార్యముల మీద ఆధారపడకూడదు. ఏది తప్పో, దానిని చేయుటకు మనము (ప్రయత్నిస్తాము. అది తప్పు. మనము యేసు యొద్దకు వెళ్ళవలసియున్నాము. అప్పుడు ఆయన వి(శాంతిని, (పేమను కనుగొనగలము. మన హృదయాలు (పేమతో నింపబడును. నమ్మకము మరియు సమాధానము దొరుకును. అంతవరకు భారమనుకునే కార్యాలు తేలికనిపిస్తాయి. యేసు కార్యాలు సుళువైనవి మరియు తేలికైనవి. అవి సంతోషపెట్టును. అంతకుముందు నడచిన మార్గము చీకటి అలుముకున్నట్లుంటే ఇప్పుడు ఆ చీకటి మార్గము వెలుగు మయమవుతుంది. యేసే స్వయముగా వెలుగులో ఉంటాడు" ఎలెన్ జి వైట్, విశ్వాసము మరియు (క్రియలు, పుటలు 38,39.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నీవు యేసుతో నడిచిన సందర్భాలలో నిన్ను నీవు సంపూర్ణముగా ఆయనకు సమర్పించుకొనిన సంఘటన గుర్తు చేసుకొనగలవా? ఆ అనుభవమును మీ తరగతిలో పంచుకొనుడి.

2. మత్త 11:25-27లో యేసు చేసిన (ప్రార్ధనను చూడవచ్చును. ఈ (ప్రార్ధనను గూర్చి అధ్యయనము చేయండి. దేవుడు ఏవిధముగా తన కృపను క్షమాపణను చూపునో తరగతిలో చర్చించండి.

3. ఎంతో భారమును మోయుచున్న మన చుట్టు (ప్రక్కల (ప్రజలకు ఆ భారమును వారు తగ్గించుకొనుటకు ఎట్లు సహాయపడగలము?

4. "నేను సాత్వికుడను మరియు దీన మనస్సు గలవాడను" అని యేసు చెప్పిన ఆ మాటలను గూర్చి చర్చించండి (మత్త 11:29) అనగా మనలను గూర్చి మనము మంచిగా భావించుకొనకూడదా? ఈ వాక్యములోని యేసు మాటలను అర్థము చేసుకొనుటకు సిలువ ఏవిధముగా మనకు సహాయపడుతుంది?